నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
ములుగు
జయశంకర్ భూపాలపల్లి
గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES



# ఆకలి తీర్చే అన్నపూర్ణ

పేదోళ్లకు ఇక సన్నబియ్యం



- మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం
- జయశంకర్ జిల్లాలో 1,23,560 మంది లబ్ధిదారులు
- బీఆర్ఎస్ ప్రకటనపై గరీబోళ్ల హర్షం

2లో



రేషన్ షాపుల ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యం తినలేక కొందరు అమ్ముకుంటున్నారు. దీంతో బియ్యం అక్రమ దందా, రీసైక్లింగ్ పెరిగింది. ఇది గమనించిన సీఎం కేసీఆర్ రేషన్ కార్డు కలిగిన వారందరికీ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్నపూర్ణ పథకాన్ని చేర్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిని అమలు చేయనున్నారు. ఇప్పటికే గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతో భోజనం పెడుతుండగా కేసీఆర్ తాజా నిర్ణయంతో పేదలకు కడుపునిండా భోజనం అందనుంది. ఈ పథకం ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,23,560 కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

*- జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)*



### సన్నబియ్యం ఇత్తె సంతోషమే..

*ఇప్పటిదాక ఆర్థిక ఇబ్బందులతో రేషన్ షాపులో ఇచ్చే దొడ్డు బియ్యమే తింటానం. అప్పుడప్పుడు సుట్టాలత్తె సన్నం బియ్యం కొనుకొచ్చి వండిపెడతానం. సన్నబియ్యం రేటు బాగా ఎక్కువగా ఉంది. పేదోళ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పుడు కేసీఆర్ సారు గెలిస్తే సన్నబియ్యం ఇత్తడట. కొనుక్కునే బాధ తప్పుతది. కడుపునిండా బువ్వ తింటం.*

– తాటికొండ సమ్మక్క, భూపాలపల్లి



మొగుళ్లపల్లి మండలంలో కోలాట బృందాలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం

- అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న మ్యానిఫెస్టో
- సీఎం సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి
- చిల్లర నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిని కొనసాగిస్తా
- బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లి మండలంలో ప్రచారం.. ఘనస్వాగతం పలికిన ప్రజలు

10లో

# ప్రజలే నా కుటుంబ సభ్యులు..

## అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా




మంథనిలో ఆర్వో హనుమానాయక్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న పుట్ట మధూకర్

12

- ఈ మట్టిలో పుట్టిన బిడ్డను.. మాటకు కట్టుబడి ఉంట
- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి
- బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- భూపాలపల్లి జడ్పీ, మంథని బల్దియా చైర్‌పర్సన్లు శ్రీహర్షిణి, శైలజతో కలిసి నామినేషన్ దాఖలు

# అరచేతిలో నో యువర్ క్యాండిడేట్

*అభ్యర్థుల చరిత్రకు కేరాఫ్ కేవైసీ యాప్*

- పోటీ చేసే వారి పూర్తి వివరాలు నిక్షిప్తం
- యాప్ ద్వారా ప్రతి ఒక్కరూ తెలుసుకునే అవకాశం
- నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం
- సాంకేతికతతో పెరిగిన పారదర్శకత

2

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాచారాన్ని తెలుసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 'నో యువర్ క్యాండిడేట్' (కేవైసీ) యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లను ఎన్నికల అధికారులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. అందులో పోటీ చేసే వారి ఆస్తి, అప్పులు, కేసులతో పాటు అన్ని వివరాలు ఉంటాయి. హిందీ, ఇంగ్లిష్ భాషల్లో పొందుపరిచి ఉంటాయి. అవసరమైతే డౌన్‌లోడ్ చేసుకొని తెలుసుకునే అవకాశం కూడా ఉంది.

*- ములుగు, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)*




కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన కేవైసీ యాప్

# అభివృద్ధిని చూసి ఆదరించండి

## సంచులక్కను నిలదీయండి

- కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కులేదు
- నాటి ములుగు, నేటి ములుగుకు ఉన్న తేడాలను గమనించండి
- ఎమ్మెల్సీ పోచంపల్లి
- వెయ్యి మందితో జిల్లా కేంద్రంలో రోడ్‌షో

12



ములుగులో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి